# లో ప్రెషర్ సమస్యను పరిష్కరిస్తా

## ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



ఇందిరానగర్‌లో మార్నింగ్ వాక్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, మే 13 : నల్లకుంట డివిజన్ ఇందిరానగర్‌లో నెలకొన్న అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భాగంగా ఎమ్మెల్యే డివిజన్‌లోని ఇందిరానగర్‌లో పర్యటించారు. అక్కడి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బస్తీవాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా మంచినీరు లోప్రెషర్‌తో వస్తుందని చెప్పారు. కొన్ని రోజులుగా మంచినీరు సరిగ్గా రావడంలేదని తెలిపారు. స్వయంగా నల్లాల్లో వస్తున్న నీటిని ఎమ్మెల్యేకు చూపించారు. అలాగే బస్తీలు చెత్తాచెదారం రోడ్లపైనే ఉంటుందని, ఊడ్చేవాళ్లు రావడం లేదన్నారు. ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగింపజేయాలని పేర్కొన్నారు. వీధి దీపాలు అసలే వెలగడం లేదని, రాత్రిపూట ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించినన ఎమ్మెల్యే అన్ని సమస్యలను ఆయా విభాగాల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.

## సైబర్ సెక్యూరిటీ కోర్సులకు ఆన్‌లైన్ శిక్షణ

కాచిగూడ, మే 13: కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఆన్‌లైన్ శిక్షణకు తెలంగాణ వ్యాప్తంగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ అడపా వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం కాచిగూడ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన అంతర్జాతీయ సాఫ్ట్ వేర్ కోర్సులలో ఆన్‌లైన్ శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్, ఆర్కిటెక్ట్, సెక్యూరిటీ విభాగం, డేటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటర్,తదితర కోర్సుల్లో ఆన్‌లైన్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్, డిప్లొమా, పాలిటెక్నిక్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ నిరుద్యోగ యువకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 9505800050, www.nationalskillacademy.inలో సంప్రదించాలని ఆయన కోరారు.

## యాదవులు అన్ని రంగాల్లో రాణించాలి



అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బాబురావు యాదవ్‌ను సన్మానిస్తున్న రమేష్ యాదవ్

కాచిగూడ, మే 13: యాదవులు ఐక్యంగా ఉంటూ అన్ని రంగాల్లో రాణించాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బద్దుల బాబురావు యాదవ్ అన్నారు. యాదవ సంఘానికి చేసిన సేవలను గుర్తించి బాబురావు యాదవ్‌ను రాష్ట్ర కార్యదర్శి కన్నె రమేష్ యాదవ్ మంగళవారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాండు యాదవ్, నందకిషోర్ యాదవ్, మహేందర్ యాదవ్, మల్లేష్ యాదవ్, జితేందర్ యాదవ్, మనీష్ యాదవ్, రవి యాదవ్, పాల్గొన్నారు.

## బీసీ బిల్లుకు బీజేపీ మద్దతు తెలపాలి

కాచిగూడ, మే 13: పార్లమెంట్‌లో బీసీ బిల్లుకు బీజేపీ సంపూర్ణ మద్దతు తెలపాలని లేని పక్షంలో ఆ పార్టీ ఎంపీ లు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులను రాష్ట్రంలో తిరగనివ్వమని బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి హెచ్చరించారు. మంగళవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో పాస్ చేసిన బీసీ రిజర్వేషన్ బిల్లు ను పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీలు ఎం దుకు వ్యతిరేకిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రాజకీయాలకు అతీతంగా పార్లమెంట్‌లో బీసీ బిల్లుకు అన్ని పార్టీ లు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దేశం లో 70 కోట్ల మంది బీసీలకు అన్ని రం గాల్లో ఇప్పటికీ అన్యా యం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ దళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రీతి తూముల నరేష్

## ప్రపంచ సుందరి పోటీలలో ప్రీతి తూముల నరేష్

రవీంద్రభారతి, మే 13 తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రపంచ సుందరి పోటీలలో కోదాడ మండలం సూర్యాపేట జిల్లా వాస్తవ్యులు ప్రీతి తూముల నరేష్ పేరిణి నాట్యం 250 మందిచే ప్రత్యేక ప్రదర్శనలో పాల్గొని తన పేరిణి నృత్య ప్రదర్శన చేసి హౌరా అనిపించుకున్నది. పేరిణి నృత్యగురువులు పేరిణి ప్రకాష్, సునీల, యువగురువు సందీప్ శిష్యురాలైన ప్రీతి భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ ప్రోద్బలంతో ప్రీతి ప్రపంచ సుందరి పోటీలో తన పేరిణి నృత్యప్రదర్శన చేసి మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవంలో పాల్గొని అత్యంత అరుదైన అవకాశాన్ని పొందారు. ప్రీతి చిన్ననాటి నుండే డాన్స్ చేయాలనే సంకల్పంతో తల్లిదండ్రుల సహకారం లేకపోవడం వల్ల ఎక్కడ ప్రదర్శనలు ఇవ్వలేకపోయిందన్నారు.

పెళ్లి తరువాత భర్త సహకారంతో గుడిమల్కాపురలోని ప్రభుత్వ సంగీత, నృ త్యకళాశాలలో చేరి పేరిణి నృత్యం కళా రూపాన్ని ఎంచుకొని గురువులు సెంట్రల్ సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహిత ప్రకాష్, సునీల ప్రకాష్ శిష్యరికంలో చేరి పేరిణి నృత్యంలో శిక్షణ పొంది ప్రపంచ సుందరి పోటీలలో తన పేరిణి నృత్య ప్రదర్శను ఇచ్చి పేరు ప్రఖ్యాతులు సంపాదించారు.

## యూఎస్ జాతీయ క్యారమ్స్ పోటీలు విజయవంతం



అమెరికన్ తెలుగు అసోసియేషన్ మాటా ప్రతినిధులు

కాచిగూడ, మే 13: అమెరికన్ తెలుగు అసోసియేషన్(ఎంఏటీఏ)(మాటా), యునైటెడ్ స్టేట్స్ క్యారం అసోసియేషన్(యూ ఎస్సీఏ),యూనిఫై స్పోర్ట్స్ అకాడమీ ఫౌండేషన్(యూఎస్ఎఎఫ్) సంయుక్తంగా నిర్వహించిన 29వ యూఎస్ నేషనల్ క్యారమ్స్ అసోసియేషన్ పోటీలను విజయవంతంగా నిర్వహించినట్లు మాటా ప్రతినిధులు తెలిపారు. మంగళవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాటా వ్యవస్థాపకుడు శ్రీనివాస్ గనగోని, సహా వ్యవస్థాపకుడు ప్రదీప్ సామల, అధ్యక్షుడు కిరణ్ దుద్దగి, స్పోర్ట్స్ డైరెక్టర్ సురేష్ ఖజానా, ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర్, గౌరవ సలహాదారులు రఘురాం వీరమల్లు, యూ ఎస్ సీఎఫ్ వాలంటీర్ శ్రీచరణ్ ఖజానా, అబ్దుల్ బావే, షకీల్ మాట్లాడుతూ డబుల్, సింగల్, జూనియర్ విభాగాల్లో పోటీలు జరిగినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసినట్లు వెల్లడించారు. క్రీడల్ని తమ జీవన విధానంలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, కిరణ్ రమణ, ప్రదీప్, శ్రీనివాస్, లింగారెడ్డి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## యువకులు క్రీడల్లో రాణించాలి

- కార్పొరేటర్ లాల్ సింగ్



క్రికెట్ కిట్లు అందిస్తున్న కార్పొరేటర్ లాల్ సింగ్

అబిడ్స్ , మే 13 : గోషామహల్ డివిజన్ కార్పొరేటర్ లాల్ సింగ్ డివిజన్ పరిధిలోని బస్తీలలో ఉన్నటువంటి పిల్లలను చదువు తో పటు క్రీడల్లో కూడ రాణించేవిధంగా ప్రోత్సహిస్తూ వారికి మంగళవారం మహరాణ ప్రతాప్‌గ్రౌండ్‌లో బాక్సింగ్ కిట్లు, యోగా మ్యాట్స్ క్రికెట్ కిట్లు, చెస్, క్యారమ్ బోర్డ్, క్రికెట్ బ్యాట్లు, వాలీబాల్, పుట్ బాల్ ఇతర క్రీడా సమాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లాల్ సింగ్, నాయకులు నర్సమ్మ, అమరదీప్ సింగ్, సందీప్ సింగ్, సుధాకర్ గౌడ్, అక్షయ్ సాహు, జైపాల్ సింగ్, ప్రదీప్ సింగ్, రోహిత్ జోహరి, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రేమ్‌నగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

## సమస్యల పరిష్కారానికి చర్యలు

### కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

గోల్నాక, మే 13: స్థానిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు. డివిజన్‌లోని ప్రేమ్‌నగర్‌లో డ్రైనేజీ సమస్యతో నిత్యం ఇబ్బందులు పడుతున్నామన్న స్థానికుల ఫిర్యాదు మేరకు మంగళవారం ఆయన సమస్యను పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి డ్రైనేజీ మ్యాన్ హోళ్లో పేరుకు పోయిన వ్యర్థాలను దగ్గరుండి శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, వినయ్, హేమలత, భార్గవితో పాటు స్థానిక బస్తీ వాసులు పాల్గొన్నారు.

## దోమల బెడద నివారణకు చర్యలు



బుల్కాపూర్ నాలా వద్ద డ్రోన్‌ను ఆపరేట్ చేస్తున్న కార్పొరేటర్ ఎండి నసీరుద్దీన్

మెహిదీపట్నం, మే 13: ప్రజలకు దోమలు బెడద లేకుండా జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ నానాల్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ అన్నారు.మంగళవారం డివిజన్‌లోని హకీమ్ పేట్‌బుల్కాపూర్ నాలా వద్ద డ్రోన్‌తో రసాయనాలతో పిచికారీ చేసే పనులను కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్ ఎంటమాలజీ విభాగం అధికారులతో కలిసి ప్రారంభించారు.

## విద్యుత్ సమస్యలు లేకుండా చూడండి



విద్యుత్ శాఖ ఎండీ ముషారఫ్ ఫారూఖితో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు కౌసర్ మొయినుద్దీన్, మోబిన్లు

మెహదీపట్నం, మే 13: ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కార్వాన్, బహదూర్పురా ఎమ్మెల్యేలు మహమ్మద్ కౌసర్ మొయినుద్దీన్, మోబిన్లు అన్నారు. మంగళవారం విద్యుత్ శాఖ ఎండి ముషారఫ్ ఫారుఖితో ఎమ్మెల్యేలు విద్యుత్ సమస్యలపై చర్చించారు.

## వేర్వేరు ఘటనలో ఇద్దరు అదృశ్యం

బొల్లారం, మే 13: ఇంటి నుంచి బయటకు వెళ్లి ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం న్యూబోయిన్పల్లి చిన్నతోకట్ట ప్రాంతంలో నివసిస్తున్న సబితా షరీఫ్ దంపతులు. ఈ నెల 10న షరీఫ్ ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమయ్యాడు. తిరిగి రాకపోవడంతో భార్య సబిత పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

### మతిస్థిమితం లేని ఓ మహిళ..

మతిస్థిమితం లేని ఓ మహిళ అదృశ్యమైన సంఘటన బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఏటిగడ్డ మన్యం ఓల్డ్ బోయిన్పల్లిలోని ఓ అపార్ట్మెంట్లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నారు. మతిస్థిమితం లేని తన సోదరి కృష్ణమ్మ (40) వీరి వద్దే ఉంటుంది. ఈ నెల 11న ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమై ఇంతవరకు తిరిగి రాలేదు. సోదరుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీఎస్‌డబ్ల్యూ కోర్సుల రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 4వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

## పోస్ట్ ఎమ్మెస్సీ డిప్లొమా ఇన్ రేడియాలాజికల్ ఫిజిక్స్ పరీక్షలు వాయిదా

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పోస్ట్ ఎమ్మెస్సీ డిప్లొమా ఇన్ రేడియాలాజికల్ ఫిజిక్స్ పరీక్షలను వాయిదా వేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్షలను ఈనెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించినప్పటికీ, వివిధ కారణాల రీత్యా వాటిని వాయిదా వేసినట్లు స్పష్టం చేశారు. ఈ పరీక్షలను తిరిగి వచ్చే నెల రెండో తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఇతర వివరాలు ఓయూ వెబ్‌సైట్ www.osmania. ac. inలో చూసుకోవాలని సూచించారు.

## వీరజవాన్ మురళీ నాయక్‌కు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న గ్రంథాలయ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, తదితరులు

చిక్కడపల్లి, మే 13: చిక్కడపల్లిలోని నగర గ్రంథాలయంలో పోటీ పరీక్షల అభ్యర్థులు మంగళవారం సాయంత్రం దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరజవాన్ మురళీనాయక్ చిత్రపటం వద్ద కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. నగర గ్రంథాలయ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శి పద్మజ మురళి చిత్రపటానికి పూలమాలని వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బాలకోటినాయక్, మిద్దె సురేష్, శంకర్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్, మోహన్‌నాయక్ పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి



జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడుతున్న కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్, తదితరులు

కాచిగూడ, మే 13: రాజకీయాలకు అతీతంగా డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్ అన్నారు. మంగళవారం నింబోలి అడ్డ కార్యాలయంలో జీహెచ్ఎంసీ డీఈ ప్రవీణ్ కుమార్, ఏఈ ప్రశాంత్, అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మంజూరైన సీసీ రోడ్లు రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరవింద్, వాసు, షేర్ సాగర్, నరేష్, భీమ్రాజ్, రవి యాదవ్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా నీరా కేంద్రాలు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్, తదితరులు

కాచిగూడ, మే 13: కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నీరా కేంద్రాలను ఏర్పాటు చేసి, గీత కార్మికులను ఆదుకోవాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం నింబోలిఅడ్డ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీలకు హాజరైన ప్రపంచ సుందరీమణులు సైతం ఆరోగ్యకరమైన నీరాను తాగి పలు ప్రశంసలు కురిపించారని తెలిపారు. దేశవ్యాప్తంగా నీరా కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా గీత కార్మికులకు ఉపాధి లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, భూషణ్ భాస్కర్, ప్రదీప్‌గౌడ్, ముత్యాల్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే

మెహిదీపట్నం మే 13: ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కార్వాన్ నియోజకవర్గ ఎమ్మెల్యే మమ్మద్ కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. మంగళవారం తాళ్లగడ్డకు చెందిన ఈ సాకు రూ.2 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే లబ్ధిదారుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## పార్కు అభివృద్ధికి నిధులు మంజూరు

చిక్కడపల్లి, మే 13: బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య పార్కు అభివృద్ధి కోసం తన ఎంపీ నిధుల నుంచి రూ.15 లక్షలు మంజూరు చేసినట్లు రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్ తెలిపారు. మంగళవారం వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు పీవీ నిరంజన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.మనోహర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎస్.మురళికృష్ణ, పైడిరాజు ఎంపీని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్కు అభివృద్ధిలో భాగంగా షెటిల్ కోర్టు పునరుద్ధరణ, చిన్న పిల్లల ఆట పరికరాల కోసం నిధులను కేటాయించినట్లు తెలిపారు. పార్కు అభివృద్ధి చర్యలు తీసుకోవాలని కోవడంతో ఎంపీ వెంటనే స్పందించారని తెలిపారు.

## కురుమ సంఘంపై అత్యపు ఆరోపణలు తగవు



సమావేశంలో పాల్గొన్న కురుమ సంఘం నాయకులు

అబిడ్స్, మే 13: రాష్ట్ర కురుమ సంఘానికి ఏనాడు అభివృద్ధికి పాటు పాడనటువంటి వ్యక్తులు వ్యతిరేకంగా మాట్లాడి సంఘంపైన బురద చల్లేందుకు ప్రయత్నిస్తే సహించేది లేదని, త్వరలో ఏర్పాటు చేసే లీగల్ సెల్ ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కురుమ సంఘం మీడియా కమిటీ చైర్మన్ చీర శ్రీకాంత్ కురుమ, కొలుపుల నరసింహ, ఎక్కాల కన్నా, కట్ట మల్లేశంలు హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండల్ రాజు, తూముకుంట అరుణ్ కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు తమ కొండ బాలమణిలతో కలిసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొసికే శ్రీనివాస్ సోషల్ మీడియాలో, రౌండ్ టేబుల్ సమావేశం అని, ఇది అందరికీ ఆహ్వానమని, సంఘం కుల పెద్దను, టార్గెట్ చేసి, లేనిపోని అసత్య ఆరోపణలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించాడని ఆయన ఎద్దేవా చేశారు, సంఘానికి ఎన్నికలు నిర్వహించడం లేదంటూ, ఆరోపణ చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాడని, ఎన్నికల నిర్వహించాలంటే ముందుగా డివిజన్ స్థాయి నియోజకవర్గస్థాయి జిల్లాస్థాయి స్థాయిలో, సంఘం సభ్యత్వ నమోదు పూర్తయిన తర్వాత, ఎన్నికలు పూర్తిగా పారదర్శకంగా ఓటింగ్ పద్ధతిలో ఎన్నికల కమిషనర్ నిర్వహణలో తప్పకుండా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సంఘం సభ్యత్వం ఉన్న ప్రతి వ్యక్తి ఈ ఎన్నికల్లో ఎవరైనా స్వచ్ఛందంగా పాల్గొనవచ్చని ఆయన తెలిపారు, సోషల్ మీడియా ఉంది కదా అని, అందులో సంఘం ప్రతిష్ట దిగజార్చే విధంగా అసభ్యకర పోస్టులను, పెట్టే వారి పట్ల, త్వరలో ఏర్పాటు చేసే లీగల్ సెల్ ద్వారా, వారిని చట్టపరంగా శిక్షిస్తామని వారు హెచ్చరించారు.జంట నగరాల కురుమ సంఘం మహిళా అధ్యక్షురాలు మిరియాల విజయలత, శ్యామల, కోటి సునీత, ఏం విజయలక్ష్మి, సుగుణ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client **Mr. MAINODDIN KAZI,** S/o. Syed Sirajoddin, R/o. Masab Tank, Hyderabad, intended to purchase, the house property bearing H.No. 10-5-39/102, Flat No. 102, First Floor, Sri Chakra Apartment, admeasuring 847.00 Square Feet, situated at Masab Tank, Hyderabad, from its Lawful owners **Mr. Vivek Thiagarajan,** S/o. Late V.S. Thiagarajan and **Anusha Naveen,** D/o. Late V.S. Thjiagarajan both are R/o. Masab Tank, Hyderabad, also paid Token amount as advance.

Any person (s) having any claim, right, title, or interest over the said property or having any objection of whatsoever upon this transaction, may contact the undersigned with relevant documents within the period of (10) days from the date of publication of this notice. Failing which my client shall proceed to complete the Sale Transaction. Thereafter no subsequent objection of whatsoever shall be entertained.

**Sd/- HIDAYATULLAH KHAN, Advocate**
D.No. 10-5-24, Ahmed Nagar,
Hyderabad-500 028, **Cell: 9247453314.**